ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ

గగన్ విహార్, 3వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్.

**2017-18 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రకటన**

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సం స్థచే నడుపబడుచున్న 38 సాధారణ,12 మైనారిటీ గురుకుల పాఠ శాలల్లో (రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గురుకుల బాలుర పాఠశాలలు తాడికొండ గుంటూరు జిల్లా ,కొడిగెనహళ్ళి అనంతపురం జిల్లా తో సహా) 2017-18 **విద్యా సంవత్సరానికి గాను** 5 వ తరగతి (ఇంగ్లీషు మీడియంలో ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను చేర్చుకోవడానికి తేది **05-03-2017** నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్నిరెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఉదయం11 . 00గం,,ల నుండి1 . 00వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ప్రవేశ పరీక్ష 4వ తరగతి స్థాయిలో తెలుగు/ఇంగ్లీషు మీడియంలో ఉంటుంది.

<u>ప్రవేశానికి అర్హత:</u>

1. <u>వయస్సు</u> : ఓ.సి మరియు బి.సి (O.C, B.C) లకు చెందినవారు 01-09-2006 **మరియు** 31-08-2008 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి. మరియు యస్.టి (SC,ST) లకు చెందినవారు 01-09-2004 **మరియు** **31-08-2008** మధ్య పుట్టి ఉండాలి.

2. సంబంధిత జిల్లాలో 2015-16 & 2016-17 విద్యాసంవత్సరాలలో నిరవధికంగా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి, ప్రస్తుత విద్యా సంవత్సరము (2016-17) లో 4వ తరగతి చదువుతూ ఉండాలి.

3. <u>ఆదాయపరిమితి</u> : అభ్యర్థి యొక్క తల్లి,తండ్రి/సంరక్షకుల సంవత్సరాదాయము (2016-17) రూ.60,000/- మించి ఉండరాదు. సైనికోద్యోగుల పిల్లలకు ఈ నియమం వర్తించదు.

4. <u>దరఖాస్తు:-</u> దరఖాస్తు చేయడానికి ముందుగా పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు http://apresidential.cgg.gov.in లేదా **http://aprs.cgg.gov.in** ను చూడగలరు.

5. <u>దరఖాస్తు చేయు విధానం</u> :అభ్యర్థులు పై అర్హతలు పరిశీలించుకొని సంతృప్తి చెందిన తరువాత **ఏదైనా ఇంటర్నెట్ కేంద్రాలనుండి** ది. 05-01-2017 నుండి తేది. 06-02-2017 లోగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు రుసుము రూ. 50/-. దరఖాస్తు రుసుము చెల్లించిన వెంటనే దరఖాస్తును కూడా ఆన్ లైన్ లో తప్పనిసరిగా సమర్పించ వలెను. దరఖాస్తు చేయు విధానంలో సందేహ మున్నచో కార్యాలయ పనివేళలు ఉ. 10.30 నుండి సాయంత్రం 5.00 గం. లోపు ఈ ఫోన్ నెంబర్ల లో 040-24734898, 9676404618, 9490499990 మరియు 7093323250 సంప్రదించ వచ్చు.

సం/- ఎమ్. నాగభూషణ శర్మ

కార్యదర్శి

---

Attested

Assistant Secretary

(Ph. No. 9676404618)